### కాల్వ నీళ్లు వస్తాయని నమ్మి మోసపోయా..



కాల్వ కింద పొలంలో పది ఎకరాల్లో వేరుశనగా పంట వేశాను. మొదట్లో కేఎల్ఐ ద్వారా నీళ్లు బాగానే వస్తున్నాయని సంతోషపడ్డాను. ఆ ఆనందం కొన్ని రోజులు మాత్రమే ఉన్నది. ఇప్పటికి 60 రోజులు గడిచినా కాల్వకు నీరు వదలకం పోవడంతో ఇప్పటికే మూడు ఎకరాల్లో పంట ఎండిపోవ డంతో పశువుల మేతకు వదిలిపెట్టాను. ప్రభుత్వం ముందుచూపు చర్యలు చేపట్టకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఈ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కేఎల్ఐ కాల్వ కింద వందల ఎకరాల్లో పంటలు ఎండుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది.


**- కేశమల్ల నర్శింహ, రైతు, బర్కత్‌పల్లి, వెల్దండ మండలం,**



కేటీదొడ్డి మండలం వెంకటాపూర్ శివారులో ఎండిన వరిని చూపిస్తున్న మహిళలు

వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయి. బోర్లు, బావులు ఇంకిపోతున్నాయి. కాల్వలు, వట్టిబోగా.. చెరువులు అడుగంటాయి. దీంతో రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. చాలా చోట్ల యాసంగి పంటలకు నీళ్లందక ఎండిపోగా.. మరికొన్ని చోట్ల వాడుతున్నాయి. చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. చి'వరి'కి ఆశలు వదులుకొని పంటలను మేతకు వదిలేశారు.
– నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, మార్చి 26

# నీరందక నెర్రెలు



వంగూరు మండలం గాజరలో ఎండుతున్న వరి పంట

- **ఉమ్మడి జిల్లాలో రైతుల కన్నీటి కష్టాలు**
- **సాగునీళ్లు లేక ఎండుతున్న పంటలు**
- **అయోమయంలో కర్షకులు**

## ఎండబెట్టిన పాపం పాలకులదే..

వంగూరు, మార్చి 26 : ఆరుగాలం కష్టించి పండిం చిన పంట చేతికొచ్చే దశలో ఎండిపో యిందని, పంటలు ఎండబెట్టిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రైతులు ఆరో పిస్తున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో పంటలు ఎండిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకా రైతులను అష్టక ష్టాలు పెట్టడంతో పాటు సాగునీరు వనరులను గాలికొ దిలేశారని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. వంగూరు మండలం గాజర గ్రామంలో చింతకుంట్ల కృష్ణయ్య అనే రైతు తన సోదరులతో కలిసి మూడు ఎకరాల్లో వరి సాగు చేశాడు. వీరిది నల్ల గొరెడ జిల్లా డిండి ప్రాజెక్టు వెనుకాల వంగూరు మండలం గాజర గ్రామ శివారులో ఉన్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంజీ ఎల్ఐ కాల్వ ద్వారా నిత్యం కృష్ణమ్మ నీటిని పారించడంతో డిండి ప్రాజెక్టు నిండు కుండలా ఉండేది. దీంతో వంగూరు మండలం గాజర, తిరుమలగిరి, తిప్పారెడ్డిపల్లి, నిజాం బాద్, ఉమ్మాపూర్ రైతులు యాసం గిలో వరిని సాగు చేసేవారు. గత ప్రభుత్వంలో ఎప్పుడు యాసం గిలో డిండి ప్రాజెక్టు ద్వారా నల్ల గొరెడ రైతులకు నీటిని విడుదల చేసేవారు కాదు. కేవలం వాన కాలం మాత్రమే నీటిని విడుదల చేసేవారు. యాసం గిలో నీటిని ప్రాజెక్టులో రిజర్వు చేసేవారు. దీంతో వంగూరు మండల రైతులకు ఎంతో ఉప యోగపడేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో నల్ల గొరెడ జిల్లా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మె ల్యేల ప్రభావం అధికంగా ఉండడంతో నీటిని యథేచ్ఛగా విడు దల చేసుకోవడంతో మండల రైతుల పంటల ఎండిపోతు న్నాయి. కానీ ఇక్కడి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏమాత్రం స్పందిం చకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండి పో తున్నాయి.



### డిండిని నమ్మి పంట వేశాను

డిండి ప్రాజెక్టులోని కృష్ణా నీటిని నమ్మి మా అన్నదమ్ములం మూడు ఎకరాల్లో వరి సాగు చేశాం. ప్రాజెక్టు నుంచి నల్ల గొరెడ పాల కు లు నీటిని విడుదల చేసుకుని పోతుండడంతో నీరు ఖా ళీ అవుతుంది. దీంతో మా పంటలు ఎండిపో తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అచ్చంపేట ఎమ్మెల్యే స్పందించి మా పంటలను కాపా డాలని కోరు తున్నాం.

**-కృష్ణయ్య, రైతు, గాజర, వంగూరు మండల**




ఎండిన పంటను పశువులకు వదిలేసిన రైతు

## కన్నీరు పెడుతున్న రైతన్నలు

మరికల్/ధన్వాడ, మార్చి 26 : చేతికి వచ్చిన పంటలను కాపా డుకోవడం కోసం రైతన్నలు చేయని ప్రయత్నాలు లేవు. పది రోజుల్లో పంటలు చేతికొ స్తాయని ఎదురు చూస్తున్న రైతులకు కన్నీరే మిగులుతున్నది. తమ పంటలను కాపా డుకోవడం కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నా పంటలు కాపా డుకుం టామనే ఆశలు కలుగడం లేదు. ఈ క్రమంలో మరికల్ మండలంలో రైతు రాములు నూతనంగా బోరు వేస్తే ఇంచు న్నర నీరు వచ్చాయని, ఈ నీటితో పంటను ఎలా కాపా డుకో వాలని కన్నీరు పెడుతున్నారు. ధన్వాడ మండలంలోని మంత్రోనిప ల్లికిచెందిన రైతు మహేందర్ వరి పంటను ఎలా గైన కాపాడుకోవాలని రెండు బోర్లు వేయించినా చుక్కనీరు రాక పోకడంతో చేతికొచ్చిన పంటలను పశువుల మేత కోసం వదిలిపెట్టాడు.

## పశువులకు మేతగా మారిన పంటలు

వెల్దండ, మార్చి 26 : గత ప్రభుత్వం మాదిరిగా ఈ ఖరీఫ్‌లో ప్రభుత్వం కేఎల్ఐ ద్వారా సాగునీరు సరఫరా చేస్తుందని పంటలు సాగుచేసిన రైతులకు నిరాశే మిగిలింది. రెండు నెల లుగా కాల్వ నీరు రాక పోకడంతో వెల్దండ మండలంలో రైతులు వేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. చేతికి వచ్చిన పంటలు ఆగమ వుతున్నాయని రైతన్నలు ఆందో ళన చెందుతు న్నారు. వెల్దండ మండలం బండో న్పల్లి, బర్కత్‌పల్లి , చొక్క న్నపల్లి గ్రామాల్లో కాల్వ రాకవడంతో చాలా చోట్లా పంటలు ఎండిపో యాయి. బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన కేశమల్ల నర్సింహ అనే రైతు కాల్వ కింద పొలంలో 10 ఎకరాల్లో వేరు శనగా పంట సాగు చేశాడు. మొదట్లో కేఎల్ఐ ద్వారా బాగానే నీరు వస్తున్నా యని మురిసిపోయాడు. ఆ ఆనందం కొన్ని రోజులకే పరిమితం అయ్యింది. కాల్వ నీరు బంద్ కావడంతో షాక్‌కు గుర య్యాడు. ఇప్పటికీ 60 రోజులు గడిచినా కాల్వ నీరు వదలకం పోవడంతో మూడు ఎక రాల్లో వేరు శన గ పంట ఎండిపో యింది. అధికారులు సాగునీరు విడుదల చేయక పోతే మరో ఏడు ఎకరాల్లో ఉన్న పంటకూడా ఎండిపోయే అవ కాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





వెల్దండ మండలం బర్కత్‌పల్లిలో ఎండుతున్న రైతు నర్సింహ వేరుశనగ పొలం, నీళ్లలేక వెలవెలబోతున్న కేఎల్ఐ కాల్వ

### ప్రభుత్వం ఆదుకోవాలి..



నేడు మూడు ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. ప్రభుత్వం నుంచి నాకు రైతు భరోసా డబ్బులు కూడా రాలేదని, చేతికొచ్చిన పంట చేజారి పోయి ందని, పంటను కాపాడు కోవడం కోసం చివరి వరకు పోరాడినా గెలువలేకపోయాను. పంట పెట్టుబడికి, కొత్తగా బోర్లు వేయడానికి రూ.లక్ష 70 వేలు అప్పు చేశాను. ఆ అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం ఎండిన పంటలను గుర్తించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

**- మహేదంర్, రైతు, మంత్రోనిపల్లి, ధన్వాడ మండలం, నారాయణపేట జిల్లా.**



కేటీదొడ్డి మండలం వెంకటాపురం శివారులో ఎండిన పంటలను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

## ప్రభుత్వ అసమర్థత వల్లే..
# పంటలెండుతున్నాయ్..

- **కేసీఆర్ పాలనలో పంటలు పండితే.. రేవంత్ పాలనలో పంటలు ఎండుతున్నాయి**
- **నమ్మి ఓటేసినందుకు రైతుల గొంతు కోసిండ్రు**
- **జిల్లా మంత్రికి కక్షలు.. కార్పణ్యాలు తప్పా రైతుల బాధలు పట్టవు**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**
- **కేటీదొడ్డి మండలంలో ఎండిన పంటల పరిశీలన**

గద్వాల, మార్చి 26 : కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కింద పంటలు ఎండుతున్నా యని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి ఆరోపిం చారు. బుధ వారం నెట్టెం పాడ్ ప్రాజెక్టు పరిధిలోని ర్యాలంపాడ్ రిజర్వాయర్ 104 ప్యాకేజీ కింద కేటీదొడ్డి మండలంలోని కొండా పురం, వెంక టా పురం, ఉమిత్యాల, గువ్వలదిన్నె గ్రామాల్లో ఎండిన పంటలను గద్వాల నియో జకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమం తు నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రా ములు, విష్ణువర్ధన్‌రెడ్డి, అంగడి బస్వరాజ్‌తో కలిసి మాజీ మంత్రి పరి శీలించి రైతులతో మాట్లా డా రు. వెంకటా పురం శివారులో రైతు ఎల్లప్ప తొమ్మిది ఎక రాల వరి పంట సాగు చేయగా పంట మొత్తం ఎండిపోగా ఆ రైతు పొలాన్ని మాజీ మంత్రి పరి శీలించారు. రైతుతో మాట్లాడి నష్ట వివరాలను అడిగి తెలు సుకొని రైతుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులతో మాట్లాడే సమ యంలో అక్కడే ఉన్న మహిళా రైతులు మాజీ మంత్రిని కలిశారు. గతంలో ఎప్పుడు ఇలా పంటలు ఎండ లేని ఈ ఏడాది సక్రమంగా నీరు ఇవ్వక పోవడంతో పంటలు ఎండి పోయా యని మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నుం చే ఆయన కలెక్టర్ సంతోష్, ఇరిగేషన్ ఎస్ఈ రహీ మొద్దీన్‌తో ఫోన్ లో మాట్లాడి కర్ణాటక ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఇండెంట్ నీటిని త్వరలో విడుదల చేయించి రైతుల పంటలు కాపా డాలని వారికి సూచించారు. రైతుల ఎండి పోయిన పంట పొలా లకు ఎవరు పరిహారం అందిస్తారని వారిని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల కింద రైతులు సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు అందక నోటికా డికి వచ్చిన పంటలు ఎండిపో తున్నాయన్నాని ఆవేదన వ్యక్తం చేశా రు. బోర్ల ద్వారా నైనా పంటలను కాపా డుకుం దామంటే నాణ్యమైనా విద్యుత్ సరఫరా లేక పోవడంతో పంటలు ఎండి పోతున్నా యని చె ప్పారు. ఇక్కడి ఎమ్మెల్యే, అధికారులు చెప్పడం వల్లే రైతులు పం టలు సాగు చేశారని పంటలు ఎండడానికి వారే కారణమన్నారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సొంత జిల్లా అని ప్రతిసారి గొప్పగా చె ప్పుకుం టాడని సొంత జిల్లాలో పంటలు ఎండుతుంటే ఆయనకు పట్టదా ? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తన సీటు కాపా డుకునే పనిలో ఉంటే నీళ్లమంత్రి రైతుల పంటలు ఎండుతున్నా ఏ రోజు ఇరిగేషన్‌శాఖ అధికారులతో సమీక్ష చేయకుండా ముఖ్యమంత్రి సీటుపై కన్నేసి ఉంచాడని ఆరోపించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో పంటలు బాగా పండితే, రేవంత్ ఏడా దిన్నర పాలనలో పంటలు ఎండుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలు, రైతులు నమ్మి ఓటు వేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి గొంతు కోసిం దన్నారు. రైతు బంధు మూడు ఎక రాలకే బంద్ పెట్టాడని, దేవుళ్ల సాక్షిగా రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఒ ట్టు వేసి మాట చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పాడని ఆరో పిం చారు. యాసం గిలో రైతులకు సాగునీరు ఇచ్చే సమ యంలో ప్రభుత్వం ఐఏబీ సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల్లో ఉన్న నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందిం చిన తర్వాత ఆయా ప్రాజెక్టుల కింద సాగు వివ రాలు ప్రకటిం చాలన్నారు. అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఐఏబీ సమావేశం నిర్వహించకుండా, పంట పొలా లకు నీరు ఇచ్చే క్రమంలో ఒక ప్రణా ళిక లేక పోవడం వల్ల ప్రస్తుతం రైతులు సాగు చేసిన వరి పంట ఎండి పోతుందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం, అధికారులు రైతు లకు సరైనా అవ గాహన కల్పిం చక పోవడం వల్ల ప్రస్తుతం ఈ పరి స్థితి నెల కొందన్నారు. ఇక్కడి ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి కర్ణాటకు వెళ్లి సాగు నీరు అందిం చాలని కోరినట్లు చెబుతున్నారని అయితే ఈ నీటి విడుదల ఏమైందని ప్రశ్నించారు. ఆర్డీఎస్‌కు ఒక టీఎంసీ, నెట్టెంపాడ్ ప్రాజెక్టుకు నాలుగు టీఎం సీల నీటిని విడుదల చేస్తామని కర్ణాటక ప్రభుత్వం అంగీకరించిందని వారు చెప్పారన్నారు. ప్రస్తు తం జూరాల ప్రాజెక్టుకు ఇప్పటి వరకు ఒక్క టీఎంసీ నీరు కూడా పూర్తి స్థాయిలో రాలేదని విమర్శిం చారు. గత కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం కార ణంగా ర్యాలంపాడ్ రిజర్వాయర్ లీకేజీ అవుతుందని అందులో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేయాల్సి ఉండగా ప్రస్తుతం రెండు టీఎంసీల నీరు కూడా నిలువ ఉండడం లేదన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవ హరిస్తుం దని ఆరో పించారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీ లన్నీ ప్రభుత్వం నెర వేర్చాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కక్ష్యలు, కార్పాణ్యాలు తప్పా ఎండుతున్న పంటల విషయంలో పట్టింపు లేదన్నారు. తన మంత్రి పదవి ఉంటుందో ఊడుతుందో తెలియక ఆందో ళనలో ఉన్నాడని, ఇక రైతుల గురించి ఏం పట్టించుకుంటాడని ఎద్దేవా చేశారు. ఆర్డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలో గత 50 ఏండ్లలో ఎప్పుడు ఇంతటీ నీటి తీవ్రత లేదన్నారు. మొదటి డిస్ట్రిబ్యూటర్ దగ్గరకే నీరు రాక పోతే ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి ఎమైనా ఉందా అని ప్రశ్నిం చారు. ఆర్డీ ఎస్ పరి ధిలో రైతులు వివిధ పంటలు 47వేల ఎకరాల్లో సాగు చేశా రని ప్రస్తుతం అయిజ మండల పరిధిలో ఆరు వేల ఎక రాల్లో పంట లు ఎండి పోయయాని వీరికి ప్రభుత్వం నష్టపరి హారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులు తుందన్నారు. పది రోజులు నీరు వదిలితే రైతుల పంటలు చేతికి వస్తాయని ఆ దిశగా ప్రభుత్వం ఆలో చించి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించే విధంగా సీఎం చొరవ తీసుకో వాలని సూచిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుర్వ పల్లయ్య, శ్రీరా ములు, మోనేశ్, తిరు మలేశ్, శేఖర్‌నాయుడు, జనార్ద న్‌రెడ్డి, రాజు, గోపాల్, వీరేశ్ గౌడ్, కృష్ణారెడ్డి, రాము డు, రాము, ఆంజనే యులు, సామేలు, కా మేశ్ తదితరులు పాల్గొన్నారు.



గద్వాలలో మీడియాతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి



కేటీదొడ్డి మండలం వెంకటాపురం శివారులో రైతులు, కూలీలతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

## ఇథనాల్ కంపెనీ ఎదుట లారీలోళ్ల లొల్లి

- అన్‌లోడ్ చేయడం లేదని డ్రైవర్ల ఆక్రోశం
- యాజమన్యం నిర్లక్ష్యంతో బారులు దీరిన లారీలు




ఇథనాల్ కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్న లారీ డ్రైవర్లు

మరికల్, మార్చి 26 : మండలంలోని చిత్త నూర్ సమీపంలోని జురాల ఆగ్రో ఇథనాల్ కంపెనీ వద్ద బుధవారం లారీ డ్రైవర్లు ఆందో ళన నిర్వహిం చారు. వారం రోజుల నుంచి లారీల్లో ఉన్న ధాన్యాన్ని కంపెనీ యజమాన్యం అన్‌లోడ్ చేసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇథనాల్ తయారీకి తెలం గాణ, ఆంధ్ర రాష్ట్రం నుంచి సుమారు 200 లారీల్లో జొన్న, బియ్యం, నూకలు, మొక్కజొన్న ధాన్యం వచ్చి వారం రోజులు అవుతున్నా కంపెనీ యజమా న్యం నిర్లక్ష్యం వల్ల ఎక్కడికక్కడ లారీలు ఆగిపో యాయి. లారీల్లోని ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని బతిమాలు తున్నా అక్కడి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల డ్రైవర్లు అందరూ పస్తులుండే పరి స్థితి ఏర్పడింది. కనీసం తాగేందుకు నీళ్లు, తిన డానికి తిండి లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని కన్నీరు పెట్టుకుం టున్నారు. యజమాన్యం వెంటనే అన్‌లోడ్ చేసు కోవాలని లారీ డ్రైవర్లు కోరు తున్నారు.



కంపెనీ ఎదుట బారులుదీరిన లారీలు

### ఐదు రోజులుగా ఎండలోనే ఉంటున్నాం..



కంపెనీలో డ్రైవర్లకు కనీస వసతులు లేవు. ఎండలోనే ఉం టున్నాం. నేను తెనాలి నుంచి జొన్న లోడుతో ఐదు రోజుల కిందట వచ్చాను. అన్‌లోడ్ చేస్తే వెళ్లి పోతామని చెప్పినా కంపెనీ వారు లారీలోని లోపలికి పోని వ్వడం లేదు. తిన డానికి డబ్బులు కూడా లేవు.

– చాంద్‌పాషా, లారీ డ్రైవర్, తెనాలి,ఆంధ్రప్రదేశ్

### తిండిలేక చచ్చే పరిస్థితి వచ్చింది..



తిన డానికి తిండి లేక చచ్చే ప రిస్థితి వచ్చింది. కంపెనీ దగ్గర కు వచ్చి వారం రోజులైంది. కం పెనీలో తిండి లేదు, వంట చేసు కోవ డానికి సిలిండ ర్‌లో గ్యాస్ లేదు. వారం రోజుల నుంచి కం పెనీ వారిని అన్‌లోడ్ చేసుకో మ్మని బతిమాలు తున్నా పట్టిం చుకోవడం లేదు. కంపె నీకి సరుకు అవ సరం లేదని రాసిస్తే తిరిగి వెళ్తాం.

– శ్రీనివాస్‌రావు, డ్రైవర్, తెనాలి, ఆంధ్రప్రదేశ్,

## ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 26 : అకాల వర్షం, వడ గండ్ల వానలతో దెబ్బ తిన్న పంటలకు ఎక రాకుప్రభుత్వం రూ.20వేల చొప్పున నష్టపరి హారం చెల్లిం చాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం భూత్పూర్‌లో నిర్వహిం చిన విలేక రుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ దేవరకద్ర నియో జకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు యాసంగి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు రైతుబంధు అందక, రుణమా ఫీకాక, విద్యుత్ కోతలు, భూగర్భ జలాలు అడు గం టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ పంటలను కంటికి రెప్పలా కాపా డుకుంటున్న తరుణంలో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అకాల వర్షం వారిని కోలుకోని విధంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవ సాయాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట లను పరిశీలించి ప్రభుత్వం నుంచి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పం చులు సత్తూర్ నారా యణగౌడ్, మనెమోని సత్యనా రాయణ, వెంకటయ్య, బీఆర్ ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, సాయిలు, అజీజ్, అశో క్‌గౌడ్, వెంకటేశ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

- సాదరంగా ఆహ్వానిం చిన మాజీ మంత్రి నిరం జన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల

పెద్దమందడి, మార్చి 26 : పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్ర శేఖర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిం దని, అధికారంలోకి వచ్చిన ఏడాదికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీ వ్ర మైన వ్యతిరేకత మొద లైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయ్యక పోవడంతో ప్రజలు ప్రభుత్వంపై విసు గు చెందారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు, అన్నివర్గాల ప్రజ లకు ఇచ్చిన హామీల తోపాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశా రని, అందుకే ప్రజలు ఏడాది తిర గక ముందే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేక త చూపుతూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు స్పష్టంగా కోరు కుం టున్నారని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గొల్ల ఈదన్న, మల్లేశ్, బాల రాజు, రవి, సాయికుమార్, చెన్నయ్య, వెంకటేశ్, కృష్ణయ్య, పరమేశ్, భీముడు, ఆంజనేయులు, సైదులు, పర్వతాలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సేనాపతి, ఉపాధ్యక్షుడు జంగం రమేశ్, నాయకులు సింగిరెడ్డి కురు మూర్తి, రాములు, మొగు లయ్య, పురుషోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## కేసీఆర్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

- నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేంద ర్‌రెడ్డి



ముస్లింలకు స్వీటు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మరికల్, మార్చి 26 : కేసీఆర్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి జరిగిందని, ముస్లింల కోసం షాదీముబారక్ లాంటి పథకాలతో పాటు రంజాన్‌కు తోఫా ఇచ్చిం దని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ నారా యణపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేంద ర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ రవికుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, సీనియర్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, సంప త్‌కుమార్, బసంత్, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, జగదీశ్, శ్రీని వా సులు, కోఆప్షన్ సభ్యులు మతీన్, సత్తార్, మహబుబ్‌అలీ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో పన్నుల భారం తగ్గించాలి

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి



అలంపూర్, మార్చి 26 : ము న్సిపా లిటీల్లో ప్రజలకు పన్నుల భారం తగ్గించాలని శాసన మండ లిలో ఎమ్మెల్సీ చల్లా వెంక ట్రా మిరెడ్డి అన్నారు. అలంపూర్ నియో జకవర్గంలో అన్నీ చిన్న మున్సిపా లిటీలే ఉన్నా యని, పెద్ద మున్సిపా లిటీల్లో వేసిన ట్లుగా పన్నులు వేస్తే ప్రజలపై భారం పడుతుందన్నారు. మున్సిపాలిటీ చై ర్మన్ల పద వీకాలం ముగిసినప్పటికీ ఇంతవరకు బిల్లులు కాక పోతే ఎలా గని ప్రశ్నిం చారు. పెద్దధన్వాడలో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రా మాలను మున్సిపా లిటీల్లో కలిపారని, వాటిని గ్రామ పంచా యతీలుగానే ఉండేలా చూడాలన్నారు.